18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 28 అక్టోబర్ 2024 | పేజీలు 11

## పేదల అమాయకత్వంతో వ్యాపారం



- ఇళ్ల స్థలాలు, పట్టాలిప్పిస్తామని ఇష్టానుసారంగా పలు కుల సంఘాల నాయకులు డబ్బు వసూలు
- వరదలు వస్తే మునిగిపోయే వంకపోరం భూముల్లో పేదలతో గుడిసెలు
- కోర్టు, కేసులు, రాజకీయ పార్టీ నాయకుల పేరుతో
- అధికారులపైనే బెదిరింపులు
- అన్ని విధాలా నష్టపోతున్న పేద ప్రజలు

అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ పరిధిలో కుల సంఘాల నాయకులు వేయించిన పేదల గుడిసెలు

04

## ఊరూరా ఉపాధి పండుగ

ఉవ్వెత్తున కదులుతున్న కూలీలు...

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్** ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్యానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. అనంతపురం జిల్లాలోని 577 గ్రామాల్లో ఉపాధి పనులు పరుగులు పెడుతున్నాయి. పల్లె పండుగ పేరిట ఆయా గ్రామాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాల పనుల ఆమోదం మేరకు ఊరు రా ఉపాధి పండుగ మొదలైంది. **జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్** ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఇటీవలే **డ్వామా పిడిగా బాధ్యతలు స్వీకరించిన సలీం బాష** పనుల నాణ్యతలో రాజీ లేకుండా ఉండేందుకు ఆకస్మిక తనిఖీలు, ఎప్పటి కప్పుడు కూలీల సంఖ్యను పెంచడంతోపాటు వారికి వేతన బకాయిలు ఉండకుండా చర్యలు తీసుకునేందుకు సమీక్ష సమావేశాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. అనంత జిల్లా వ్యాప్తంగా వేలాది మందికి ఉపాధి పనులు కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం తీరు తెన్నలపై **'నేటి దినపత్రిక సూర్య'** ప్రత్యేక కథనం.

| 2024-25 లక్ష్యాలు.. |
|---|
| సిసి రోడ్లు - 1600 |
| బిటి రోడ్లు - 9 |
| గోకులాలు - 1475 |
| కందకాలు -1070 |
| ఇంకుడు గుంతలు 31,000 |



04 పేజీలో



### జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ..

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఉపాధి హామీ పనుల నిర్వహణపై ఉపాధి హామీ పనుల నిర్వహణపై ఎప్పటికప్పుడు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు. గ్రామాల్లో అర్హులైన కూలీలందరికీ పనులు కల్పించాలని ఆదేశించారు. గరిష్ట వేతనం పొందేలా.. కూలీల ఆర్థిక స్వాలంబనకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు కలెక్టర్ వినోద్ కుమార్ వాస్తవ రూపం కల్పిస్తుండడం శుభపరిణామం.

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రత్యేక పర్యవేక్షణ..

ఆకస్మిక తనిఖీలు, సమీక్షలతో డ్వామా పిడి సలీం బాష బిజీ బిజీ..

95 లక్షల పని దినాలు కల్పించడమే లక్ష్యం.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన.. కూలీల ఆర్థిక స్వావలంబనకు విశేష కృషి..

"నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక ఇంటర్వ్యూలో డ్వామా పిడి సలీం బాష

### నిక్కచ్చి అధికారి సలీం బాష..

#### నాలుగు సంవత్సరాల్లో నాలుగు ట్రాన్స్‌ఫర్లు..

ఎక్కడ పనిచేసినా.. నిక్కచ్చి అధికారిగా సలీం బాషకు పేరు ఉంది. బీఎస్సీ ఫారెస్ట్రీ, ఎంబీఏ పూర్తి చేసిన సలీం బాష 1996 సెప్టెంబర్ లో నందవరం ఈవో ఆర్డీగా తొలిసారి ప్రభుత్వ ఉద్యోగం పొందారు. 1999 అక్టోబర్లో పత్తికొండ ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. ఆ తర్వాత ఎంపీడీవోగా నాలుగు సంవత్సరాలలో నాలుగు ట్రాన్స్ఫర్లను ఆయన ఎదుర్కోవాల్సి వచ్చింది. 2018-23 వరకు అడిషనల్ డ్వామా పిడిగా కర్నూలు జిల్లాలో పనిచేశారు. ఆ తర్వాత అదే జిల్లాలో డిఆర్డిఏ పీడీగా పదోన్నతి పొందారు. తాజాగా 2024అక్టోబర్‌లో అనంతపురం డ్వామా పిడిగా బదిలీపై ఇక్కడికి వచ్చారు.





## అమ్మలా ఆదరిస్తున్న అంగన్వాడీ కార్యకర్త

**మారుతల్లిగా మారిన టీచర్ గాయిత్రీ**

రొద్దం మండల కేంద్రంలోని అంగన్వాడి(2) కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త గాయిత్రీ దిన దినము ప్రజల మన్ననలు పొందుతుంది.



03

## ఈశ్వరయ్య ఇదేమి దుర్బుద్ధి..!




**ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమ వసూళ్లకు పాల్పడిన ఆ అధికారి బాగోతం తేటతెల్లం..**

### ఐటిఐ విద్యార్థులంటే అంత చులకన భావనా..?

**అమ్మనా బూతులు తిట్టేందుకు మీకేమి హక్కు ఉంది..**

**ఎల్ఐసి పాలసీలు కట్టకపోతే ప్రాక్టికల్ మార్కులు తగ్గిస్తావా..?**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** పదవ తరగతి పూర్తయిన తర్వాత ఉన్నత చదువులు చదవలేక ఐటిఐ పూర్తి చేసి చిన్నచిన్న ఉద్యోగాలు లేదా ఉపాధి పొందాలన్న విద్యార్థులు అంటే అక్కడ పనిచేస్తున్న ఈశ్వరయ్యకు ఎంతో చులకన భావన. ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులను బానిసలుగా భావిస్తూ.. తన వ్యక్తిగత పనులు చేయించుకోవడమే కాకుండా తనకు ఆగ్రహం వస్తే అమ్మనా బూతులు తిడుతున్నాడు. అసలు విద్యార్థులను తిట్టేందుకు ఈశ్వరయ్యకు ఇతర అధ్యాపకులకు హక్కు ఎక్కడుంది. అసలు విద్యార్థులను ఎందుకు వ్యక్తిగత పనులకు పురమాయిస్తున్నారు. అడిగేవారే లేరు అనుకున్నారా.. మీపై చర్యలు ఉండవని విర్రవీగుతున్నారా..? అజమాయిషి చేయాల్సిన ప్రిన్సిపల్ వెనకేసుకొస్తాడన్న ధీమానా..? ఇలాంటి ప్రశ్నలు అన్నిటికీ సమాధానాలు రాబడతాం. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉద్యోగం చేస్తున్న ఈశ్వరయ్య తోపాటు మరికొందరు ఎల్ఐసి పాలసీలు కట్టాలని ఎందుకు ఒత్తిడి చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్ఐసి పాలసీలు కట్టకపోతే ప్రాక్టికల్ మార్కులు తగ్గిస్తామని బెదిరించడం పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు బయటికి చెప్పుకోలేక లో..లోన నలిగిపోతున్నారు. అసలు ప్రభుత్వ ఐటిఐలో ఏం జరుగుతోంది..? కంపెనీలు పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని... డబ్బులు మెక్కిన ఆ అసలు ఉద్యోగి బాగోతం మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.



## బెలుగుప్ప గ్రామంలో ఎల్ఈడి వెలుగులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామం తండాలో పంచాయలలో ఆదివారం తండాలో ఎల్ఈడి బల్బులను సర్పంచ్ సాలి బాయి, వార్డ్ మెంబర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులచే తాండ వీధులలో కరెంట్ పోల్ కు ఎల్ఈడి బల్బులను తగిలించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బెలుగుప్ప గ్రామపంచాయతికి రెండు లక్షల నిధులతో 280 ఎల్ఈడి బల్బులను తీసుకురావడం జరిగిందని వాటిని రెండు మూడు రోజుల్లో బల్బులను పోల్‌కు తగిలించడం జరుగుతుందని ఇంకా ఏమైనా ఎల్ఈడి బల్బులు తక్కువ వస్తే మరల కొనుగోలు చేసి గ్రామం మొత్తం ఎల్ఈడి బల్బులు వేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.

## గొర్రెలు, మేకలలో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప తాండ గ్రామంలో 3200 జీవాలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు అనంతరం మాట్లాడుతూ గొర్రెలు లేదా మేకల శరీరంలో నట్టలు లేదా నులిపురుగులు ఉన్నట్లయితే పెరుగుదల క్షీణిస్తుంది, విరేచనాలు అవుతాయి, పాల ఉత్పత్తి తగ్గిపోతుంది తద్వారా పిల్లల మరణాలు ఎక్కువ అవుతాయి, సులభంగా వ్యాధుల బారిన పడి మరణాలు కూడా సంభవిస్తాయని కనుక నట్టల నివారణ మందును గొర్రెలు కాపర్లు అందురు తప్పక తాపించుకొనవలెననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకుడు అనిల్ కుమార్, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి..
## రూ .1,62,100 నగదు స్వాధీనం



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల మండల పరిధిలోని భూపతి వాండ్లపల్లి అటవీ ప్రాంతం నందు పేకాట ఆడుతున్న పేకాట స్థావరం పై ఎస్ ఐ నరసింహుడు, పోలీసులు మెరుపు దాడులు చేశారు. దాడులలో రూ. 1,62,100 లు నగదును స్వాధీనం చేసుకున్న ఎస్ఐ నరసింహుడు తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమా చారం రావడంతో మారువేషంలో వెళ్లి పేకాట ఆడుతున్న వారిని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. వారి మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సైతెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లు అతివేగంతో వాహనాలు నడపొద్దు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రవాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు అతివేగంతో వెళ్లకుండా జాగ్రతగా నడపాలని ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి (పీచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెపాకుల మాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. వాహనాల డ్రైవర్లు ప్రయాణికులను గమ్యస్థానాలకు త్వరగా చేర్చాలని...వేగంగాను... రాత్రివేళల్లో బాడుగులు వస్తాయని నిద్ర మేల్కోని వాహనాలు నడుపుతుంటారని... డబ్బు సంపాదన ముఖ్యమేనని.... అయితే రోడ్డు నిబంధనలు, జాగ్రతలు పాటించాలని ఆయన తెలిపారు. ఇటివల శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు చనిపోవడం బాధాకారమన్నారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా శాఖల అధికారులు కూడా రోడ్లు మలుపులు, తగ్గులు, హెచ్చులు, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# ఆమిద్యాలలో పారిశుద్ధ్యం అధ్వానం

### పేరుకుపోయిన చెత్త

### రహదారుల వెంబడి మురుగు ప్రవాహం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో పారిశుద్ధ్యం అద్వానంగా తయారయింది. దీంతో గ్రామంలోని పలు కాలనీలు అపరిశుభ్రతకు నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల మురుగు కాలువల్లో మురుగునీరు ముందుకు పోవడం లేదు. మరి కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి కొండెక్కింది. అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వారాలు గడచినా తొలగించకపోవడంతో సంబంధిత పంచాయతీ అధికారి పని తీరును కాలనీవాసులు నిరసిస్తున్నారు. జెండా కట్ట వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించమని గ్రామస్తులు కార్యదర్శి దృష్టికి తీసుకెళితే డ్రైవర్ లేరు, డీజిల్ లేదు అని పొంతన లేని సమాధానాలు పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. మురికి కాలువల్లో ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు నీరు ముందుకు సాగని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మురుగు నీటి ప్రవాహాలు రహదారుల వెంబడి ప్రవహిస్తూ నదులను తలపిస్తున్నాయి. దీనికి తోడు ఇటీవలే కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయి అపరిశుభ్రత నెలకొని దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పారిశుద్ధ్యం గురించి పట్టించుకునే నాథుడు కరువవడంతో దుర్గంధం నడుమ ప్రజలు సహవాసం చేస్తున్నట్టు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దోమల వ్యాప్తి నియంత్రణకు పాగింగ్ వంటి చర్యలు చేపట్టకపోవడంతో రాత్రిపూట కంటిమీద కునుకు కరువైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు ఎక్కడ ప్రబలతాయోనని జనం భయంతో బెంబేలెత్తుతున్నారు. ఇటీవల మండల విస్తరణ అధికారి బదిలీపై వెళ్లడంతో మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం పై పర్యవేక్షణ కరువైనట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను తొలగించి పారిశుద్ధ్యం మెరుగుకు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ఆధ్యాత్మిక సేవకుల
## అకాల మరణం బాధాకరం

### నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక సేవకుల అకాల మరణం బాధాకరమని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం సంతాపం వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇస్కాన్ సేవకుల పార్థివ దేహాల కు మేయర్ మహమ్మద్ వసీం సలీం ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఎంతో ఉన్నత భవిష్యత్ ఉండి నిత్యం దైవ నామ స్మరణతో గడిపే యువకులు రోడ్ ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు.మేయర్ వెంట కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, వైసీపీ నాయకులు నాగార్జున రెడ్డి, కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన ఆసుపత్రిలోని మృతదేహాలను పరిశీలించిన బండారు లీలావతి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నాయనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇస్కాన్ టెంపుల్ కు చెందిన శ్రీకృష్ణ భక్తులు ఆరుగురు దుర్మరణం చెందడం పై టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఆరుగురు ఇస్కాన్ టెంపుల్ భక్తుల మృతదేహాలను బండారు లీలావతి టిడిపి నాయకులతో కలిసి అనంతపురం సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి వెళ్లి పరిశీలించడం జరిగింది.రోడ్డు ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు వదలడం తీవ్ర దిగ్భ్రాంతి చర్య అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## నూతన డిఈఓ ప్రసాద్ బాబుకు గిరిజన ఉపాధ్యాయ సంఘం శుభాకాంక్షలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం ప్రసాద్ బాబుకి గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం స్థానిక డిఇఓ కార్యాలయంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం : ఆర్ఎస్ఎస్ పిలుపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** భారతదేశంలో హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం అని రాష్ట్రీయ సేవ సంఘ్ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఆర్ఎస్ఎస్ వందో వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ నేత కండ కార్యవహ్ కేంగురు రాజశేఖర్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ దుర్గరెడ్డి, విశ్రాంతాత ఉపాధ్యాయులు విశ్వేశ్వర ప్రసాద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని కులాలతో సంబంధం లేకుండా హిందూ సంప్రదాయాన్ని మనందరం ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత సంతరించుకున్న హిందూ సంప్రదాయాన్ని విదేశాల వారు ఎంతో ఇష్టపడుతున్నారన్నారు. హిందూ సంప్రదాయాలను అలవరుస్తూ ప్రజలందరికీ అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న రాష్ట్రీయ సేవసంఘ్ వందో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నియోజకవర్గంలో అన్ని మండలకేంద్రాల్లోని కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఆర్ఎస్ఎస్ ను విస్తృత పరుస్తున్నామన్నారు. అంతకుముందు స్థానిక రుషి కాలేజి నుండి జమ్మిచెట్టు, బ్యాంక్ సర్కిల్, మార్కెట్, రామాలయం మీదుగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఏకరూప దుస్తులతో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పథ సంచలన్ (రూట్ మార్చ్) నిర్వహించారు. ఏక్ దో అంటూ వారు నిర్వహించిన మార్చి పాస్ట్ గ్రామ ప్రజలను బాగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అనేకమంది హిందువులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ బాబు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రసాద్ బాబు ఆదివారం స్థానిక డిఇఓ కార్యాలయం లోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఈవోగా పనిచేస్తున్న వరలక్ష్మి బదిలీపై చిత్తూరు జిల్లాకు వెళ్లడంతో ఆమె స్థానంలో అన్నమయ్య జిల్లాలో ఏడిగా పనిచేస్తున్న ప్రసాద్ బాబు పదోన్నతి పై అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా బదిలీపై ఇక్కడికి వచ్చారు. అందర్నీ సమన్వయం చేసుకొని మెరుగైన సేవలు అందిస్తానని ప్రసాద్ బాబు పేర్కొన్నారు.





## అమ్మలా ఆదరిస్తున్న
# అంగన్వాడీ కార్యకర్త

### మారుతల్లిగా మారిన టీచర్ గాయిత్రి

**రొద్దం మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రంలోని అంగన్వాడి(2) కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త గాయిత్రీ దిన దినము ప్రజల మన్ననలు పొందుతుంది. తన అంగన్వాడి కేంద్రంలోని పిల్లలను సొంత బిడ్డల కన్నా ఎక్కువగా చూసుకుంటుంది. పిల్లలు కేంద్రానికి రాకపోతే తన చరవాణి ద్వారా తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలు కేంద్రానికి వచ్చే విధంగా చూస్తుంది. ప్రతిరోజు పిల్లలకు కోడిగుడ్డు పౌష్టికాహారం ఇస్తూ పిల్లలు తినకపోతే వాళ్లని తినిపిస్తూ ప్రేమాభిమానాలు పంచుతుంది. పిల్లలకు ఆటలు కథలు చెప్పడమే కాకుండా వారికి నిద్ర వస్తే నిద్ర పుచ్చుతుంది. పాఠశాలకు కష్టంతో కాకుండా ఇష్టంగా వెళ్లేందుకు వీలుగా పిల్లలను అలవాటు చేస్తుంటుందని అక్కడికి వచ్చే మహిళలు చెబుతుంటారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలకు సరి అయిన సమయంలో పౌష్టికాహారం అందించడంతోపాటు తగిన సూచనలు సలహాలు ఇస్తుంది. ఆమె పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రంలో ఆయా లేకపోయినా పిల్లలకు అన్ని తానే చూసుకుంటుంది. క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతూ పిల్లల బాగోగులు చూసుకోవడం తోపాటు మారుతల్లి పాత్రను గాయిత్రీ పోషిస్తుంది.

అలాంటి మహిళామూర్తికి పిల్లలే కాదు పిల్లల తల్లిదండ్రులు, ఎంతో రుణపడి ఉంటారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమ సంస్థ అంటేనే చిన్న పిల్లలకే కాదు బాల కార్మికులు,మహిళలకు కూడా ఆ సంస్థ ద్వారా లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుంది. గృహహింసకు గురవుతున్న మహిళలు సమస్యలను ఐసిడిఎస్ అదేకారులకు తెలియజేస్తే దానిని విచారించి సమస్య పరిష్కారానికి మార్గం చూపుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే కార్యకర్తలు, ఆయాలు, ఆది గురువుల గా నొక్కి ఒక్కనించడంలో ఏ మాత్రం అతియో శక్తి లేదు ఈ అంగన్వాడి కేంద్రం అన్ని అంగన్వాడి కేంద్రాలకు ఆదర్శంగా చెప్పుకోవచ్చు.



## నూతన డీఈవోకు ఘన స్వాగతం పలికిన ఫోర్టో..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రసాదరావు కి ఫోర్టో ఘన స్వాగతం పలికింది. శుభాకాంక్షలు తెలిపుతూ ఘనంగా సత్కరించింది. పారదర్శకంగా పనితీరు కొనసాగించాలని కోరింది. విద్యాశాఖ పనితీరును మెరుగుపరిచి ఉపాధ్యాయుల, మేధావుల, సమాజం మన్నలను పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేసింది. కార్యక్రమంలో ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, జిల్లా ఫోర్టో చైర్మన్ ఎం. లక్ష్మీనారాయణ, సెక్రటరీ జనరల్ వెంకటనారాయణ రెడ్డి, ఎన్ .టి .ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి .నాగేంద్ర, జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పి.వి .శ్రీనివాసులు, ఎం. గోపాల్, రామన్న, ఎస్ .ఎల్. టి. ఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై. ఆదిశేషయ్య, యస్.వేణుగోపాల్,గోనుగుంట్ల శ్రీనివాసులు, ఎస్. ఎ.పి. ఇ.ఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ మూర్తి,కె. శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ప్రభాకర్, నరసింహారెడ్డి, జి.యు.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్ర నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

### అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్

### చికిత్స పొందుతున్న ఈరన్న కుటుంబానికి పరామర్శ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని సెట్టూర్ మండల పరిధిలోని ఆదివారం ఎర్రబోరేపల్లి గ్రామంలో మాజీ డీలర్ గొల్ల ఈరన్న కుమారుని వివాహ మహోత్సవంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన వధూవరులు అయినా దివాకర్ వెడ్స్ స్ఫూర్తి ఇరువురును అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు అయిన కుబేర్ యాదవ్ ఆశీర్వదించారు. అనంతరం ఇదే గ్రామం నందు వద్దే ఈరన్న ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇస్తూ ఆయన భరోసా కల్పించారు. ప్రమాదం ఎలా జరిగిందని ఈరన్నను ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, చిత్తప్ప, బీసీ సెల్ నాయకులు, నగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, జయరాం, బొజ్జప్ప, గురుమూర్తి, భూస్వామి, హనుమన్న, వీరాంజి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొర్రెల మందపై దూసుకెళ్లిన లారీ..

### 60 గొర్రెలు మృతి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు అనంతపురం బళ్లారి జాతీయ రహదారి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ సమీపంలో గొర్రెల మందపై లారీ దూసుకుపోవడంతో సుమారు 60గొర్రెలు మృతి చెందిన ఘటన ఆదివారం వేకువ జామున చోటుచేసుకుంది. కర్ణాటక హగిరి ప్రాంతం శిగిడి మాల గ్రామానికి చెందిన 6మంది గొర్రెల కాపరులు గొర్రెలు మేపడానికి ఇక్కడికి వచ్చి బళ్లారి వైపు తిరిగి వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. అనంతపురం నుంచి హొస్పేట వెళుతున్న లారి అతివేగంతో వచ్చి గొర్రెల మందపై దూసుకెళ్లినట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. గొర్రెల మందపై లారీ దూసుకుపోవడంతో అక్కడికక్కడే 40దాకా గొర్రెలు మృతిచెందగా మరో 20జీవాలకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనలో 60గొర్రెలు మృతిచెందగా, రూ.9లక్షల వరకు నష్టం వాటిల్లందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధ్యత రైతు కోరుతున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఘటనా స్థలాన్ని సీఐ సురేష్ బాబుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మృత్యువాత పడ్డ గొర్రెలతో పాటు తీవ్ర గాయాలైన జీవాల వివరాలను డాక్టర్ శ్రీవిద్య పోలీసులకు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఉరవకొండ పోలీసులు తెలిపారు.




## గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న
# పూర్వ విద్యార్థులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సరదాగా గడిపారు. స్థానిక బలరా ఉన్నత పాఠశాల హైస్కూల్ నందు 1982-83 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు వారికి చదువు చెప్పిన గురువులు అందరూ కలసి ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరిస్తూ వారి చేస్తున్న పనులను ఒకరికొకరు తెలుసుకొని గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ గురువులంటేనే ఆనాడు ఉన్న విద్యార్థులు భయము భక్తి పెద్దలంటే భయంతో ఉండేవారు కానీ ఈనాడు విద్యార్థుల్లో ఆ భక్తి భావం లోపించింది అన్నారు. యధా రాజా తథా ప్రజా అనే విధంగా గురువుల సైతం ఈనాడు గురుశిష్యుల బంధాన్ని కూడా తలదించుకునేలా కొంతమంది గురువులు తయారైనారు. ఆనాడు గురు శిష్యుల సంబంధం ఎలా ఉండేదంటే తనకు తెలిసిన విద్యనంత శిష్యులకు ధారా పోసి శిష్యులులో తననే చూసుకునేవారు అన్నారు. సంస్కృతిక కార్యక్రమాలు వయసు లెక్కచేయకుండా ఆటలు పాటలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు 1982-83లో చదివిన విద్యార్థులు అంతా ఒక చోటి చేరి పలకరించుకోవడంతో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుంటూ కేరింతల కొట్టారు. ఈ కార్యక్రమంలో నబిష టీ కే శర్మాస్, జాఫర్, శ్రీనివాసులు, బద్రీనాథ్, నబి రసూల్, సత్య, ప్రకాష్, బీటీ వెంకటేశులు, బషీర్, పైనేటి తిమ్మప్ప చౌదరి, నరసింహులు, శివ శంకరయ్య, స్వామి చిదానంద, బ్రహ్మసముద్రం వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## ఆచార్య సుధాకర్ బాబుకు ఘన సత్కారం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగు వెలుగు జాతీయ నంది పురస్కారానికి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ ప్రాధికార సమితి కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అనంతపురం జిల్లా కళాకారుల సమైక్య ఆధ్వర్యంలో ఆచార్య కె సుధాకర్ బాబు ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య అతిథులు ఆచార్య కే సుధాకర్ బాబుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐఆర్ శాస్త్రి, ఎల్ కె పి కార్యదర్శి పద్మజ, పాలసముద్రం నాగరాజు, బాల మురళి, రామాంజి, సురేష్ బాబు, మహీధర్, ఓబుల్ దాస్, శ్రీదేవి, విజయలక్ష్మి, పద్మజ, పగడాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం గ్రామంలో
# కర్ణాటక మద్యం స్వాధీనం..
### ఒకరు అరెస్ట్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్నాడనే రాబడిన సమాచారం మేరకు ఏఎస్ఐ రాందాస్ పోలీస్ సిబ్బందితో గంగవరం గ్రామానికి వెళ్లి అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న హరిజన అంకె నారాయణ పట్టుకొని అతని వద్ద ఉన్న 24 కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని అతని మీద కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్ఐ రాందాస్ తెలిపారు.

## కొలిచిన భక్తులకు
# కొంగు బంగారం ముత్యాలమ్మవ్వ

### ప్రత్యేక అలంకరణతో ముత్యాలమ్మవ్వ

### ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** గుంతకల్ జి.కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన ముత్యాలమ్మవ్వ అమ్మవారిఆలయంలో ఆదివా రం అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూలతో సుందరంగా అలంకరిం చారు. ఆలయ పరిసరాలు కూడా పూలతో అలంకరించడం తో చూపరు లను కనువిందు చేసింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రధానపూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులుఅమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసిమొక్కుబడులు తీర్చుకున్నారు.







# ఊరూరా ఉపాధి పండుగ

**డ్వామా పిడి సలీంబాషతో ఇంటర్వ్యూ.**

▸▸ మొదటి పేజీ తరువాయి

**ప్రశ్న.** **అడిగిన వారందరికీ ఉపాధి పనుల కల్పన సాధ్యమేనా.. ఎలాంటి ప్రణాళికలు రూపొందించారు..?**

**పీడీ సలీంబాషా:** సంతోషంగా పనులు కల్పిస్తున్నాం. హార్టికల్చర్ ప్లాంటేషన్, ఫారం పాండ్స్, ఊట కుంటలు, కండిత కందకాలు, సరిహద్దు కందకాలు, సిసి రోడ్లు, బిటి రోడ్లు, గోకులాల నిర్మాణ పనులు చేపడుతున్నాం. వచ్చే మార్చి నాటికి 95 లక్షల కొన్ని దినాలను పూర్తి చేస్తాం. అలాగే నవంబర్ మాసంలో 2025-26 ఉపాధి సంవత్సరానికి సంబంధించి ప్రణాళికను రూపొందిస్తాం. డిసెంబర్ లో జిల్లా కలెక్టర్ ఆమోదం మేరకు మార్చి మాసం నుండి ఆ పనుల ప్రణాళిక కు కార్యాచరణ ఇస్తాం.

**ప్రశ్న.** **క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిపై రాజకీయ ఒత్తిడి ఎలా అధిగమిస్తారు..?**

**పీడీ సలీంబాషా:** కొన్ని సందర్భాల్లో స్థానికంగా అలాంటి ఒత్తిడి ఉంటుంది. అయితే తమ అధికారులు సిబ్బంది అందర్నీ సమన్వయం చేసుకొని పండుగ వాతావరణంలో ఉపాధి పనులను చేపడుతున్నాం. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అండగా ఉన్నందున స్థానిక రాజకీయ ఒత్తిడిని అధిగమించడం పెద్ద సమస్య కాదు.

**ప్రశ్న.** పనుల్లో పారదర్శకత.. శ్రమశక్తి సంఘాల సభ్యులకు న్యాయం చేయడం సాధ్యమేనా..?

**పీడీ సలీంబాషా:** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఉపాధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. పనుల్లో పారదర్శకతను పెంపొందించేందుకు ప్రతి బుధవారం క్లస్టర్, మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం. శ్రమశక్తి సభ్యులకు న్యాయం చేసే విధంగా ఎంత పనులకు ఎంత గరిష్టంగా కూలీ లభిస్తుందో అవగాహన పెంపొందిస్తున్నాం. ఎంపీడీవో, ఏపీవో, సాంకేతిక, క్షేత్రస్థాయి సహాయకులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ల ద్వారా కూలీలకు అవగాహన పెంపొందిస్తున్నాం.

**ప్రశ్న.** **ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ.. శాశ్వత పనుల కల్పనకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు..?**

**పీడీ సలీంబాషా:** పనుల నాణ్యతను పంచాయతీరాజ్ వారు పర్యవేక్షిస్తారు. నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే ఉండదు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో పాటు తాను, ఇతర మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలతో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం. శాశ్విత పనుల కల్పనలో భాగంగా 1600 సిసి రోడ్లు, 9 బిటి రోడ్లు, 1475 గోకులాలను నిర్మిస్తున్నాం.

**ప్రశ్న.** **నిధుల మంజూరులో సమస్యలు ఎలా అధిగమిస్తారు.. ఈ ఏడాది మీ లక్ష్యం..?**

**పీడీ సలీంబాషా:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. నిధుల మంజూరులో సమస్యలు లేవు. అక్టోబర్ 21వ తేదీ వరకు ఉన్న బకాయిలన్నిటిని చెల్లించాము. మెటీరియల్ బకాయిలు కూడా పూర్తి చేశాము. ఈ ఏడాది మార్చి నాటికి 95 లక్షల పని దినాలకు గాను 80.52 లక్షల పని దినాలను పూర్తి చేసాం. జనవరి, ఫిబ్రవరి, మార్చి పూర్తి సీజన్ ఉన్నందున మిగిలిన. 14.48 లక్షల పని దినాలను కూడా నిర్దేశిత గడువులోపు పూర్తి చేస్తాం.

**ప్రశ్న.** **అవినీతి అక్రమాలకు ఎక్కువ అవకాశం ఉన్న ప్రాజెక్టులో వాటికి ఏ విధంగా అడ్డుకట్ట వేస్తారు.**

**పీడీ సలీంబాషా:** క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేశాను. ఉపాధి హామీ పథకంలో అవినీతి ఎక్కువగా జరుగుతున్న ఆరోపణలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పనిచేస్తున్నాం. ఎవరైనా ఎక్కడైనా ఎలాంటి అవినీతికి పాల్పడిన శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వెయ్యబోము. విజిలెన్స్ విభాగం, క్వాలిటీ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాం.

**ప్రశ్న.** **రాజకీయ నేతలు కూలీలు సిబ్బంది మధ్య సమన్వయ లోపం ఉంది. ఏకతాటి పైకి తేవడం సాధ్యమేనా..?**

**పీడీ సలీంబాషా:** స్థానికంగా కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. అయితే వాటికి చెక్ పెట్టేందుకు వేతన దారుల డిమాండ్ మేరకు పనులు కల్పిస్తున్నాం. గ్రామాల్లో ఉపాధి సిబ్బంది స్థానిక నాయకులను కలుపు కొని పోవాలనిసూచిస్తున్నాం. కూటమి ప్రభుత్వం మద్దతు బలంగా ఉంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారు.



**కరవు జిల్లాకు సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నా..**
**పిడి సలీం బాష..**

దేశంలోని జై సల్మేర్ తర్వాత రెండవ కరవు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో వేలాదిమందికి ఉపాధి కల్పించే డ్వామా పీడీగా సేవలు అందించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నాను. మా నాన్న ఉపాధ్యాయుడు. ఆయన ద్వారా ఎన్నో నేర్చుకున్నాను. ప్రభుత్వ ఉద్యోగం అన్నది ప్రజలకు సేవ చేసే మహద్భాగ్యమని ఆయన చెప్పిన మాటలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటాను. పనిలో ఎంత ఒత్తిడి ఉన్నా నా కుటుంబ సభ్యుల సహకారంతో అధిగమిస్తున్నాను. అనంత జిల్లా ఉపాధి కూలీలకు అత్యధిక పని దినాలు కల్పించడంతో పాటు వారికి గరిష్ట వేతనం అందించి వారి ఆర్థిక స్వావలంబనలో నేను భాగస్వామిని అవుతున్నందుకు ఎంతో సంతోషిస్తు న్నాను.



# పేదల అమాయకత్వంతో వ్యాపారం



పండమేరు వంక ఉధృతితో మునిగిపోయిన ఉప్పరపల్లి పంచాయితీలోని వంకపోరం భూముల్లో పేదలు వేసిన గుడిసెలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**
నగర శివారు ప్రాంతాల్లోని అనంతపురము అర్బన్, రూరల్ పరిధిలోని ఎటు చూసినా భూముల ధరలు కోట్ల రూపాయిల పలుకుతున్నాయి. ఈ ప్రాంతా ల్లో డబ్బున్న ఉన్నవారు ఇళ్ల స్థలాలు కొట్టారు... ఇళ్లు నిర్మించుకుటారు... కాని నగరంలో అద్దె ఇళ్లల్లో ఉంటూ కూలీపనులు చేసుకునే పేదలు నగర శివారు ప్రాంతాల్లో ఇళ్ల స్థలం కొనలంటే గగనం... ఇక ఇళ్ల నిర్మాణమంటే కళలో ఊహించుకోవాల్సిందే. ఇలాంటి పేదల అవసరాలను ఆసరగా చేసుకుని కొందరు సంఘాల నాయకులు ముఖ్యంగా వివిధ దళిత సంఘాల పేరుతో ఇటీవల కాలంలో అర్బన్, రూరల్ ప్రాంతాల్లో నగర శివారులోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నివాస యోగ్యానికి అనుకూలంగా లేని వంకపోరం భూముల్లో పేదలతో గుడిసెలు వేయిస్తున్నారు. పేద ప్రజలు కూడా నగర శివారు ప్రాంతం... విలువైన భూమి కావడం... తాము ఇక్కడ సెంటు భూమి కొనలేము... సంఘాల నాయకులు విలువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తున్నారని చెప్పి వారి మాటలు నమ్మి..... గుడిసెలు వేసుకున్నారు... ఇంకా కొందరు లక్షల రూపాయిలు అప్పులు చేసి షెడ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారు.. అయితే ఇదంతా ఒక ఎత్తు అయితే కుల సంఘాల నాయకులు మొదట పేద ప్రజలు తాము చూపిన స్థలాల్లో గుడిసె వేయాలంటేనే ఒక్కొక్క గుడిసెకు ఇంత అమౌంట్ ఇవ్వాలని రేట్లు నిర్ణయించి... 50 నుంచి దాదాపు 600 వరకు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా గుడిసెలు వేయిస్తూ.. పేద ప్రజల నుండి లక్షలాది రూపాయిలు వసూలు చేసుకుంటూ ఇదొ ఒక వ్యాపారంగా మార్చుకున్నారు. మళ్లీ ఇక్కడ సంఘాల నాయకులందరూ కూడా అంబేద్కర్ పేరు, ఆదర్శాలు, వారసులు అని చెప్పుకునే వారే ఎక్కువ.

## వరదలు వస్తే మునిగిపోయే వంకపోరం భూముల్లో పేదలతో గుడిసెలు

పకృతి వైపరీత్యాలు,వరదలతో ఇటీవల పండమేరు వాగు పై ప్రాంతంలో చెరువు కట్టలు వరద నీరు పొటెత్తడం తో అనంతపురము రూరల్ మండల ప్రాంతంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయితీలో ఓ సంఘం నాయకుడు పేదలతో వేయించిన గుడిసెలన్ని మునిగిపోయాయి. నగర శివారులో టివి టవర్ సమీపంలో అంబేద్కర్ కాలనీ పేరుతో పేదలు వేసుకున్న గుడిసెలు కూడా వరద నీరు చేరి వస్తువులు, బట్టలు అన్ని తడిసిపోయి నష్టపోయారు. అదృష్టం ఏమంటే పండమేరు వరదతో పోటెత్తిన ఎక్కడ ప్రాణనష్టం జరగలేదు. అధికారులు కూడా సకాలంలో స్పందించి గుడిసెల్లో ప్రజలను పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజనం, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. నిత్యవసర సరుకులు కూడా పంపిణి చేశారు. ఇక్కడ గుడిసెలు వేయించిన కుల సంఘాల నాయకులు నష్టపోరు. మరియు అధికారులు కూడా నష్టపోరు. ఇక్కడ నష్టపోయేది అంతా అమాయక పేద ప్రజలే. కుల సంఘాల నాయకులు మాటలు నమ్మి వేల రూపాయిలు డబ్బులు వారికి ఇవ్వడంతో పాటు గుడిసెలు వేసుకోవడానికి ఖర్చు చేసిన వేల రూపాయిలు డబ్బులు నష్టపోయేది పేద ప్రజలే. కుల సంఘాల నాయకులు మాత్రం పేదల నుంచి లక్షల రూపాయిలు డబ్బులు వసూలు చేసి విలాసంతమైన జీవితాలను గడుపుతున్నారు.

## కోర్టులు, కేసులు, రాజకీయ పార్టీ నాయకుల పేర్లతో అధికారులపైనే బెదిరింపులు

అనంతపురము అర్బన్, రూరల్ పరిధిలోని ప్రాంతాల్లో వంకపోరం భూముల్లో గుడిసెలు వేయించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని రెవిన్యూ అధికారులు అక్కడికి వెళ్లి చెప్పేందుకు వెళ్లితే కొందరు కుల సంఘాల నాయకులు అక్కడ గుడిసెలు వేసుకున్న పేదలు, మహిళలను రెచ్చగొట్టి అధికారులనే తిట్టిస్తున్నారు. చివరకు కోర్టులో కేసు నడుస్తోందని, ఇక్కడికి ఎలా వస్తారని ,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. మరికొందరు కుల సంఘాల నాయకులు అధికార పార్టీ నాయకుల పేర్లు చెబుతూ వారి అనుమతితోనే గుడిసెలు వేస్తున్నామని రెవిన్యూ అధికారులను వారే చేసుకుంటారులే అని తెలియజేస్తున్నారు.

## అన్ని విధాలా నష్టపోయేది పేద ప్రజలే ..!!

ఒక వైపు ఇళ్ల స్థలాల పేరుతో కుల సంఘాల నాయకులు ఆశలు... మరో వైపు వంకపోరం భూములు ఇళ్ల స్థలాలు వేసుకోకూడదని రెవిన్యూ అధికారులు ఆదేశాలు.. వీరి ఇద్దరి మధ్య గుడిసెలు వేసుకున్న పేద ప్రజలు నలిగిపోతున్నారు. కొందరు ఉన్న డబ్బు ఖర్చు పెట్టి, మరి కొందరు అప్పులు చేసి గుడిసెలు వేసుకున్నారు. సంవత్సరం నుంచి పైగా గుడిసెల్లోనే పేదలు కాపురాలు ఉంటున్నారు. ఇప్పుడు అధికారులు గుడిసెలను తొలగిస్తే పేద ప్రజలు సంఘాల నాయకులు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇప్పిస్తామని వసూలు చేసిన, గుడిసెలు,షేడ్లు వేసుకోవడానికి ఖర్చు చేసిన డబ్బు మొత్తం నష్టపోయి ఆర్థికంగా చితికిపోయి రోడ్లపై పడాల్సి పరిస్థితి వస్తుంది. రెవిన్యూ అధికారులు కూడా వంకపోరం భూముల్లో కుల సంఘాల పేరుతో గుడిసెలు వేసుకున్న తొలిరోజుల్లోనే ఉన్నతాధికారులు, పోలీసులు ఆదేశాలు, సహకారాలు తీసుకుని గుడిసెలు వేయకుండా చూస్తే పేద ప్రజలు కూడా ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. ఇళ్ల స్థలాలు పైనా కూడా ఆశలు వదులుకుని వారి పనులు చేసుకుంటూ ఉండేవారు.

## హేతుబద్ధీకరణలో ఏఈవోలను మినహాయించాలి



పుట్టపర్తి మేజర్ న్యూస్: వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ)లను హేతుబద్ధీకరణ పేరుతో స్థాయిని తగ్గించాలని వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వ్యవసాయసాయ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.ఆనంద్ నాయక్ పేర్కొన్నారు. హేతుబద్ధీకరణ పేరుతొ రికార్డు అసిస్టెంట్ స్థాయిగల గ్రామ స్థాయి వ్యవసాయ సహాయకులకు సీనియర్ అసిస్టెంట్, సూపరింటెం డెంట్ స్థాయిలో పని చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికాలకు సమాన పని చేసేలా వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ప్రయత్నం చేయడం సరికాదన్నారు రాష్ట్రంలో కొన్ని జిల్లాలో మిగులు ఎంపిఈఓ లు ఉండగా వారిని పరిగణలోకి తీసుకో కుండా, 12 నుండి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఏఈఓ లను మాత్రమే తీసుకోవడం అన్యాయమన్నారు. వ్యవసయ అనుబంధ శాఖలో పనిచేసే గ్రామ స్థాయి సహాయకులను రైతు సేవా కేంద్రాలలో నియమించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఏఈఓ ల సంఘం అధ్యక్షులు ఎం. ఆనంద నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

### – జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప



**హిందూపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లో భాగంగా తొలి అడుగు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు దీపావళి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి మహిళలకు మూడు సిలిండర్లను అందిస్తున్నామన్నారు. ఈరోజు నుండి బుకింగ్స్ మొదలు చేసుకోవలని ఈ నెల 31 తేదీన డెలివరీ జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు అని చెప్పారు. అదేవిధంగా 851 రూపాయలు రాయితిని రెండే రోజుల్లో ఖాతాల్లోకి జమ అయ్యేవిధంగా ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి బ్లాక్ పీరియడ్ విధానం అమలు చేస్తామన్నారు. ఆగష్టు వరకూ ఒక సిలిండర్, నవంబర్ వరకూ ఒక సిలిండర్, జనవరి వరకూ ఒక సిలిండర్ అందిస్తామన్నారు. డెలివరీ అయిన 48 గంటల లోపే లబ్దిదారుల అకౌంట్కి డబ్బులు వచ్చేస్తాయన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో ఒక ఆఫీసు ఏర్పాటు చేసి ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని వడ్డే అంజన్నప్ప ఆదివారం ప్రకటన లో స్పష్టం చేశారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: కదిరి పట్టణంలోని సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వ హించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో వరుసగా రెండవ సంవత్సరం అత్యు త్తమ ప్రతిభ కనబరిచి రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారు.ఇంత టి విజయానికి కారకులై రాష్ట్రస్థాయికి ఎంపి కైన మా విద్యార్థులు జి.లయశ్రీ(10 వ తరగతి), జి.యశ్వంత్ కుమార్ నాయుడు (9 వ తరగతి), జి.హర్షవర్ధన్ రెడ్డి(8 వ తరగతి)ను, ఉపాధ్యాయ సిబ్బం దిని పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ జయసింహ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక వారు విద్యార్థులకు బహుమతులు , సర్టిఫి కెట్ అందించి ప్రత్యే కంగా అభినందించడం జరిగింది.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఎర్రచందనం దుంగలు 20 పైన పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన ఆదివారం నంబులపూల కుంట మండలంలోని పెదబల్లి పంచాయతీ సమీపంలో వెలుగు చూసింది. పెదబల్లి పంచాయతీ పరిధి లోని నల్ల గుట్ట తండా వెళ్లే రహదారి పక్క నున్న కాలువ సమీపంలో ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అయితే ఈ ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఎర్ర చందనం దుంగలు దాదాపు రెండేళ్ల పైబడి కాలువ సమీపంలో దాచినట్లు తెలుస్తుంది. ఈ సమాచారం పైన పోలీసులు పూర్తి స్థాయిలో వివరాలు వెల్లడించాల్సి ఉంది.



# రహదారుల అభివృద్ధికి సహకరిస్తాం

### – నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించండి – రహదారి నిర్మాణంలో భవనాలు కోల్పోయిన బాధితులు ఆందోళన



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలో రహదారుల అభివృద్ధికి సహకరిస్తామని, అయితే నిబంధనల ప్రకారం తమకు నష్టపరిహారం చెల్లించాలని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు .ఆదివారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో భవనాలు కోల్పోయిన బాధితులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాస్ డెంటల్ క్లినిక్ యజమాని డాక్టర్ దేవరాజ్ మాట్లాడుతూ, తమ సొంత స్థలంలో డెంటల్ క్లినిక్ భవనాన్ని నిర్మించుకున్నానన్నారు. అయితే తన భవనాన్ని కూల్చేందుకు గతంలో హిందూపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పలుమార్లు తనపై ఒత్తిడి తీసుకురావడం జరిగింది అన్నారు. ఆనాడు కూడా తన క్లినిక్ స్థలానికి నష్టపరిహారం చట్ట ప్రకారం చెల్లిస్తే తానే వదలి వెళతానని పేర్కొన్నానన్నారు. కానీ ఆనాడు కూడా తనపై అనేక రకాలుగా వత్తిళ్లు తీసుకువచ్చి తనను అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగింది అన్నారు. అయితే తన క్లినిక్ భవనాన్ని కాపాడుకునేందుకు కోర్టును ఆశ్రయించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఉన్న కమిషనర్ కూడా తనపై క్రింది స్థాయి అధికారులతో ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. అయితే ఈ ఒత్తిళ్లకు తాను లొంగేది లేదన్నారు .తన భవనంపై నష్టపరిహారం కోసం ఉన్నత న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తానని పేర్కొన్నారు. ఈ క్లినిక్ పై ఆధారపడి తమ కుటుంబం జీవనం కొనసాగిస్తుంద న్నారు. చట్ట ప్రకారం తనకు రావాల్సిన నష్టపరిహాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ దేవరాజ్ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే రోడ్డు ను రీ సర్వే చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ డిమాండ్ చేశారు అదేవిధంగా జియావుల్లా ఖాన్ మాట్లాడుతూ రైల్వే రోడ్డులో ఉన్న చిన్న భవనంపై ఆధారపడి తాము జీవనం సాగిస్తున్నామన్నారు అయితే మున్సిపల్ కమిషనర్ కిందిస్థాయి ఉద్యోగులతో తమను నిరంతరం బెదిరిస్తున్నారు అన్నారు. తాను ఆ భవనాన్ని కోల్పోతే కుటుంబ జీవనం కష్టసాధ్యమన్నారు. అందుకోసమే తాము కూడా కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు తాము కోర్టును ఆశ్రయించిన మునిసిపల్ కమిషనర్ తమ భవనాన్ని కూల్చివేస్తామంటూ హెచ్చరికలు జారీ చేయడం తమను బాధ కలిగిస్తోందన్నారు. ఇప్పటికైనా హిందూపురం మున్సిపల్ కమిషనర్ తమకు చట్టప్రకారం నష్టపరిహారం చెల్లిస్తే తమ భవనాన్ని ఇప్పుడే ఖాళీ చేస్తామన్నారు. తమ భవనాన్ని అక్రమంగా కూల్చివేస్తే తప్పక మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు .విలేకర్ల సమావేశంలో బాధితులు రియాఉల్లా ఖాన్, హయత్, పరీష్, జమీర్ పాల్గొన్నారు.

# వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు

### – హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల, ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా వాల్మీకి కులస్తులు నిర్వహించారు. పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహాన్ని వైభవంగా ముస్తాబు చేసి వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, స్థానిక శాసనసభ్యులు సతీమణి ఉమాదేవి వేడుకలకు హాజరురైనారు. వేడుకలలో భాగంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి స్వయంగా ఉమాదేవి జ్యోతులు మోస్తూ, వేడుకలలో ఆమె పాల్గొన్నారు.వారికి మడకశిర వాల్మీకి అధ్యక్షులు చింతపండు మోహన్ శాలువా కప్పి ,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగంగా అక్కడికి వచ్చిన భక్తులకు గుండు మల, ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి స్వయంగా, అన్నదాన కార్యక్రమం భాగంగా అన్నం వడ్డించి పెట్టారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, శాసనసభ్యులు రాజు సతీమణి ఉమాదేవి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మడకశిర వాల్మీకి అధ్యక్షులు చింతపండు మోహన్ , తెదేపా నాయకులు, కన్వీనర్లు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల పనుల పూర్తిపై శ్రద్ధ ఏది?

### – లక్షల క్యూసెక్కుల నీరు కళ్లేదుటే వృధా అవుతున్నా ఏమి చేయలేని ప్రభుత్వం
### – రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ము ఇంకెప్పుడు ఇస్తారు?
### – కూటమి ప్రభుత్వంపై ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య విమర్శ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న తాగు,సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. ఆదివారం ఆయన నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాలతో తుంగభద్ర, పెన్నా, కృష్ణ నదులు పూర్తిగా నిండిపోయి లక్ష క్యూసెక్కుల్ల నీరు సముద్రపు పాలవుతోందన్నారు. ఈ నీటిని సముద్ర పాలు కాకుండా ఒడిసి పట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం ఏ మాత్రం ప్రయత్నం చేయలేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాయలసీమలో కాలవలు వెడల్పు చేస్తామంటారే తప్ప అధికారంలో రాగానే ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. హెచ్.ఎల్.సి కెనాల్ కు సంబంధించి దాదాపు 86 కిలోమీటర్ల కాలువ వెడల్పు సంబంధించి 14 సం కాలం నుంచి ఏ మాత్రం నిధులు కేటాయించడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద మూడు లక్షల 50 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత సుఖీభవ పథకం కింద పంట సహాయం చేస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. జిల్లాలో 14 వేల మంది రైతులకు సరైన పత్రాలు లేవని రూ.22 కోట్ల నిధులు ఇవ్వలేదని విమర్శిం చారు. పంటల బీమా ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడు తూ రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు. జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి టమోటా రైతులను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని హామీలు నెరవేర్చని పక్షంలో ఏపీ రైతు సంఘం సమస్యల కోసం పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం బాదుడే.. బాదుడు..!

**-ట్రూఅప్ ఛార్జీలతో కరెంట్ బిల్ షాక్**

**-ప్రజలపై ఏకంగా రూ.6072ల కోట్ల భారం**

**-కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇప్పటికే నిత్యావసరాల ధరలు మండుతుండగా, ఏ మాత్రం పట్టించుకోని కూటమి ప్రభుత్వం మరో బాదుడుకు సిద్దమైందని, ట్రూఅప్ ఛార్జీల పేరుతో కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.6072ల కోట్ల భారం వేసిందని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. ఆదివారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మాట్లాడుతూ అయిదేళ్లు విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు, నాలుగున్నర నెలల్లోనే నయవంచన చేస్తున్నారని, ఒక్కో యూనిట్‌పై ఏకంగా రూ. 1.58ల పెంపు అత్యంత హేయమని ఆయన ఆక్షేపించారు. విద్యుత్ చార్జీల పెంపు పేద మరియు మధ్యతరగతుల జీవితాలపై ముఖ్యంగా రైతాంగం పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన తెలియజేశారు. ఉచిత పంటల బీమాకు మంగళం పాడి, రైతులకు నష్టం చేస్తున్న కూటమి ప్రభుత్వం, ఇప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం చేయలేదని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. మాట తప్పడం, సమస్య వచ్చినప్పుడల్లా ప్రజల దృష్టి మళ్లించడం కోసం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న చంద్రబాబు తాజాగా విద్యుత్ ఛార్జీలపై పెంపుకు కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి గత ప్రభుత్వమంటూ కొత్త డ్రామాకు తెర లేపారని ఆయన తెలిపారు. నవంబరు నుంచి ఏకంగా 15 నెలల పాటు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో భారం మోపాలన్న నిర్ణయం దారుణమని అభివర్ణించారు. దాంతోపాటు, కరెంట్ వాడకపోయినా రూ.50 కనీస ఛార్జీ వసూలు చేసే సంప్రదాయానికి కూడా తెర తీశారన్న ఆయన, విద్యుత్ బిల్లుల్లో శ్లాబ్‌ల విధాన సృష్టికర్త కూడా చంద్రబాబు అని గుర్తు చేశారు. 2014-19 మధ్య కూడా చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచారంటూ, 76 యూనిట్ల విద్యుత్‌కు 2015-16లో రూ.140.10 బిల్లు రాగా, అది 2018-19 నాటికి రూ.190కి పెరిగిందని ఉదహరించారు. కూటమి ప్రభుత్వం రైతుల బాగోగులు పట్టించుకోవడం మానేసిందని, పంట నష్టం జరిగితే పరిహారం చెల్లించాల్సిన అవసరం లేకుండా పంటల ఈ-క్రాప్ కూడా ఆపేశారని చెప్పారు. అదే గత ప్రభుత్వ హయాంలో ఉచిత పంటల బీమా పక్కాగా అమలు చేయడమే కాకుండా, ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే, ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, తిప్పారెడ్డి, రమణ యాదవ్, విడపనకల్ మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ జయచంద్ర నాయుడు, జయేంద్ర రెడ్డి, శంకర్ రెడ్డి, ఆమిద్యాల చెన్న బసన్న గౌడ్, శివలింగ, తిరుపాల్ యాదవ్, బోయ రాంబాబు, దిద్దేకుంట సూరి, మహాలింగ ,రామచంద్ర, లాలెప్ప, గురుస్వామి, కేశన్న, ముస్టూరు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల పూజారులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలి

**-గౌరవ సలహాదారులు లక్ష్మీ వరప్రసాద్, జిల్లా అధ్యక్షులు శివరామ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామ దేవతలతోనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని అలాంటి దేవతలకు నిత్యం పూజలు చేస్తున్న పూజారులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలుగు పూజారుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు లక్ష్మీ వరప్రసాద్ మరియు జిల్లా అధ్యక్షులు శివరామ్ కోరారు. ఈ సందర్భంగా సనాతన ధర్మం పాటించాలని సనాతన ధర్మం ఎక్కడుందని వారు ప్రశ్నించారు. బ్రాహ్మణ పూజారులతో సమానంగా ఇతర దేవతలను ఇష్టపూర్వకంగా పూజిస్తున్న ఆలయాల అభివృద్ధికి పాటుపడుతున్న ఇతర కులాల పూజారులకు కూడా గౌరవ వేతనాలు తప్పనిసరిగా ఇవ్వాలని గత ప్రభుత్వంలో కూడా ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వకపోవడంతోనే ఓటమి పాలయ్యారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూజారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా 45 మండలాలలోని పూజారులు కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలియజేశారు. అలాగే 600మందికి ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివానగర్ లో ఆదివారం తెల్లవారుజామున ఎస్ఐ రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి దాడులు చేపట్టారు. రాబడిన సమాచారం మేరకు శివానగర్‌లో పేకాడుతున్న పదిమందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.16,800లు నగదును 2 పేక కట్టలను స్వాధీనం చేసుకొన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో పోలీసులు జగన్ నాయక్, బాబాజాన్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## గోరంట్లలో ఆర్ఎస్ఎస్ ర్యాలీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గోరంట్ల పట్టణంలో పదసంచెల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంత సేవ ప్రముఖ కేశవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందూ సమాజం సంఘటనగా ఉండాలని అలాంటప్పుడే ఈ దేశం అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జనవరి ఐదో తారీఖున విజయవాడ కేంద్రంగా హిందూ సంఘటన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింత శరత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసలు, చంద్ర చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వరయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఇందిరానగర్ కు చెందిన పసుపులేటి రామాంజనేయులు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం రాత్రి పెనుకొండ మండలంలోని పులేకమ్మ దేవాలయం ఎదుట జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనకవైపు నుండి బైక్ ఢీ కొనగా ప్రమాదంలో వాహనదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న తెదేపా హిందూపురం పార్లమెంటు కార్యదర్శి చంద్ర పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి దగ్గరుండి పోస్టుమార్టం చేయించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు సోమందేపల్లి పట్టణ కన్వీనర్ సురేష్ అనిల్ హరి మద్దిలేటి పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పథ సంచలన్ కార్యక్రమం



**ధర్మవరం మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పత సంచలనం కార్యక్రమంలో భాగంగా ఆ విభాగం శ్రేణులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి పతసంచలనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఆర్మీ ఆనర్పుల్ లెఫ్టినెంట్ ఆర్ శ్రీధర్, ప్రధాన వక్తగా కొండపల్లి రామారావు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పత సంచలనం (ర్యాలీ) పట్టణంలోని కళా జ్యోతి, సర్కిల్ ఆర్టీసీ బస్టాండ్, పీఆర్టీ సర్కిల్, గాంధీ సర్కిల్, తేరు బజార్, హనుమాన్ సర్కిల్, కళాజ్యోతి మీదుగా సాగింది. ఈ సందర్భంగా శ్రీధర్, కొండపల్లి రామారావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవ సంగ్ ఆధ్వర్యంలో మహోన్నత కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఏడాది శత వసంత కార్యక్రమంలో భాగంగా ధర్మాలు పట్టణంలో వందలాదిమంది కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం పట్టణాల్లో హిందూ బంధువులందరూ క్రమశిక్షణతో సంఘటితంగా గణేష్ ధరించి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ధర్మవరం మేజర్ న్యూస్:** మండలంలోని చిగిజర్ల విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని గ్రామాలలో సోమవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జానకి రామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. రైతులు ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ సరఫరా నిలిపివేతను గమనించాలని ఆయన కోరారు.

## ధర్మవరంలో అధునాతన కలర్ ల్యాబ్ ఏర్పాటు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అత్యాధునిక కృష్ణ డిజిటల్ కలర్ ల్యాబ్ ప్రారంభించారు. ఆధునిక హంగులతో కూడిన ఈ కలర్ ల్యాబ్ ను ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ మరియు అర్చన మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు నరసింహులు కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాన్వర్ ఆల్బమ్ ద్వారా అందమైన అద్భుతమైన ఎంతో కలర్ ఫుల్ గా ఫోటోలు అందించడం జరుగుతుందని ల్యాబ్ నిర్వాకులు కృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## సీమంతం కార్యక్రమానికి హాజరైన ఎంపీ సతీమణి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇంట్లో జరిగిన సీమంతం కార్యక్రమానికి హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి సతీమణి కమలమ్మ, తనయుడు సాయి కళ్యాణ్‌లు హజరయ్యారు. గుమ్మయ్య గారిపల్లికి చెందిన కురవ నారాయణ స్వామి కోడలు సీమంతం కార్యక్రమం ఉండగా కమలమ్మ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవానరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థప్ప, నరసారాం, ప్రభాకర్, నీలకంఠారెడ్డి, మణికంఠరెడ్డి, వెంకటరెడ్డి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి శంకరనారాయణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని పాలస ముద్రం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ గోవిందరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మలు హాజరయ్యారు. వీరువురు హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు గోవిందరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేనాయక్, శంకర్‌రెడ్డి, సమరసింహారెడ్డి, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని సాయి బాబా గుడికి వెళ్లే దారి లో కరెంట్ స్తంభానికి పచ్చని చెట్లు తీగ స్తంభం పై వరకు పెర గడంతో ప్రమాదకరం గా ఉంది. అసలే వర్షా లతో ఏ తీగ పట్టు కుంటే ఏమవుతుందో అన్నట్లు ఉంటే పాఠశాల పక్కన గుడికి పోయే దారిలో కరెంట్ పైకి పోయే వరకు తీగల అల్లుకొ నిపోయి పచ్చగా కనిపిస్తున్న ప్పటికీ కరెంటు సంబంధించిన అధికారులు అటువైపు వస్తు పోతున్నారే తప్ప ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారని ప్రజలు వాపోయా రు.. ఏదైనా జరగ రానిది జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరగకుండా చూడాలని తెలిపారు.

# పాపం పసిపిల్లలు!

## – బాల సదన్ హాస్టల్లో పేద విద్యార్థుల దీనస్థితి – పట్టించుకోని అధికారులు





**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని డి బి కాలనీలో ఉన్న బాల సదన్ వసతి గృహంలో విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న ఘటన వెలుగు చూసింది. 30 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన బాలసదన్ హాస్టల్లో పేద విద్యార్థులు ఆశ్రయం పొందుతారు. ఇటీవల కాలంలో స్థానిక సిబ్బంది పిల్లలకు సరైన భోజనం సౌకర్యం కల్పించడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూలో ఉన్న ఎటువంటి పౌష్టిక ఆహారాలను సమయానికి వారికి ఇవ్వక పోవడంతో అదే విధంగా సౌకర్యాలు లేమితో ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులకు మరో కష్టం వచ్చి పడింది. కింది స్థాయి సిబ్బంది చేయాల్సిన పనులను విద్యార్థులతో చేయించడంతో చాలామంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతున్నారు. తల్లిదండ్రులు లేని వారు తోపాటు పేదవారు గత్యంతరం లేక బాల సదన్ లోనే కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి. ప్రిన్సిపాల్ ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. దీంతో కిందిస్థాయి సిబ్బంది మరింత రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు ఇక్కడ జరుగుతున్న విషయాలను పలువురు పలుమార్లు పై అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ సంబంధిత సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు.

# జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డిల ఆదేశాల మేరకు నల్లమాడ మండలంలో జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగు తోంది. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వంద రూపాయలు మాత్రమే సభ్యత్వం తీసుకున్న కార్యకర్త అకారణం గా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులకు నిమి త్తం 15వేల రూపా యలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు తెలుగు దేశం పార్టీఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, రషీద్ ఖాన్, కొండ్రెడ్డి బయా రెడ్డి, క్షేత్ర సహాయ కులు కోట్ల మంజు రెడ్డి , హనుమంత్ రెడ్డి కిష్టప్ప, మాజీ సర్పంచ్ చెనరాయుడు,డి. చెన్నారెడ్డి, ఎం రవి కుమార్, వి మహేంద్ర నాయక్ , డి అరవింద్ బాబు, మంజునాథ్ రెడ్డి, కిష్టప్ప, అశోక్ నాయక్ ,శేఖర్ ,విశ్వనాథ్, ఎస్ కేశవరెడ్డి, ఎం నరసింహులు, జె శ్రీనివాసులు, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఘనంగా వాల్మీకి జయంతి

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బిసల మానేంపల్లి పంచాయతీలో వెంకటాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతులుతో ఊరేగింపుగా వెళ్లి భక్తిశ్రద్ధలతో వాల్మీకి సోదరులు పాల్గొని జాతి గురువైన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి పండగల వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్రబాబు, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి మాజీ సర్పంచ్ మాలక్క, వాల్మీకి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం అలవర్చు కోవాలి

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి, ప్రతి అంశాన్ని పరిశీలనాత్మకంగా, హేతుబద్ధంగా, చూచి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆదిశేషు పేర్కొ న్నారు. ఆదివారం పట్టణంలోని సాధన హైస్కూల్లో చెకుముకి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించి, రాష్ట్ర స్థాయికి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మన చుట్టూ ఉన్న పరిసరాల నుంచి, ప్రకృతి నుంచి నేర్చు కునే తత్వాన్ని ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, చెకుముకి పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఆత్మ విశ్వాసం పెరుగు తుందని, సైన్స్ లేనిదే భూమి మీద మనుగడ సాధ్యం కాదని యుటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు యస్ .జయచంద్రా రెడ్డి పేర్కొన్నారు. యూరోపి యన్ దేశాల అభివృద్ధికి విద్యార్థులే అద్భుత సలహాలు ఇస్తారని, పాలకులకు శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సైన్సును సుప్రయోజనాలకు వాడుకొని సొమ్ము చేసుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండా లని హిందూపురం జోన్ అధ్యక్షుడు రామకృష్ణ పేర్కొ న్నారు. ఆయన చేసిన ఇంద్రజాలం ఆకట్టు కుంది. మూఢన మ్మకాల నిర్మూలన, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభి నందనీయమని, చెకుముకి పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలు సులభంగా అర్థం చేసుకొని సరైన ఫలితా లు పొంద డానికి తోడ్పడ తాయని పాఠశాల కరస్పాండెంట్ సాధిక్ భాష పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి సిద్ధరాంపురం ఉన్నత పాఠశాలకు చెందిన వి.లోకేష్ కుమార్ రెడ్డి,చాంద్ ప్రియ, చిన్న శివయ్య లు, ప్రైవేట్ పాఠశా లల నుంచి ఓడి చెరువు రెయిన్ బో ఉన్నత పాఠశాలకు చెందినబి.లయశ్రీ ,యశ్వంత్, హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి.న రసారెడ్డి పేర్కొన్నారు. పరీక్షల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ పాఠశాలలకు మెమెం టోలు అందించారు. పరీక్షల కు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్థానిక పాఠశాల కరస్పాండెంట్ సాదిక్ భాషా భోజన సదు పాయం మరియు మెమెంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైయస్ఆర్ టి యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాహిర్ వలి, శ్రీనివాసులు, జె వి వి కార్యకర్తలు వీరాస్వామి, మహ బూబ్ బాషా, సుబ్బా రెడ్డి, హరి, గంగాధర నాయక్, రామాంజ నేయులు పాల్గొన్నారు.



# హిందూ జాగృతి ఐక్యత, సేవా భావం...ఆర్ఎస్ఎస్ ధ్యేయం

## – విభాగ ప్రచారక్ లక్ష్మణ్– ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ప్రపంచ మానవాళికి నాగరికత నేర్పిన భారతదేశ సనాతన ధర్మం, సంప్రదాయాల పరిరక్షణ, హిందూ ఐక్యత, దేశ సమగ్రత, సేవా భావం విధానా లుగా 100 సంవ త్సరాల క్రితం రూపు దిద్దుకున్న క్రమశిక్షణ కలిగిన సేవా సంస్థ రాష్ట్రీయ స్వయంసేవ సంఘ అని శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో నిర్వ హించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్స వాల కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అనంతపురం విభాగ ప్రచార లక్ష్మణ్ పేర్కొ న్నారు. పరాయి పాలన విధానాలు కారణంగా హిందువు లలో నెలకొన్న విభేదాలు, అభద్రతా తొలగించి వారిలో దేశభక్తి పెంపొందించ డానికి, సంస్థ కృషి చేసిందన్నారు. దేశంలో ఉపద్రవాలు సంభవించి ప్రాణ ఆస్తి నష్టం సంభవించిన సమయంలో బాధి తులకు తమ సేవల ద్వారా ఆర్ఎస్ఎస్ అండగా నిలిచిం దన్నారు. పొరుగు దేశాల దాడుల సమయంలో దేశ భద్రత కోసం, బాధితులకు సాయం అందించడానికి ఆర్ఎస్ఎస్ ఎంతో కృషి చేసిందన్నారు. దేశ సమగ్రత



హిందువుల రక్షణకు ఈ పోరాటాలు చేసిందన్నారు.గత ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ ను నిషేధించిన ప్రజల అండతో 100 సంవత్సరాలుగా సేవలు అందిస్తోంది అన్నారు. కేవలం 12 మంది సభ్యులతో హెడ్గే వార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు సేవలు త్యాగాల ద్వారా ప్రస్తుతం 45 దేశాలలో తమ శాఖలను ఏర్పాటు చేసి తమ కార్యకలాపాలను నిర్వహిస్తోంది తెలిపారు. దేశభక్తి హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ధ్యేయం గా పనిచేస్తోంది అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ప్రజలకు బాధితులకు లక్షలాది సేవలు అందివ్వడం జరుగుతోంది అన్నారు. అంతకుమునుపు వందలాది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పురవీధులలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు లు సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండ లాలకు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిరికెరలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు కిరికెర పంచాయతీ వీవర్స్ కాలనీ మరియు మనేసముద్రం పంచాయతీలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప, టిడిపి మండల కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి, మాజీ మండల కన్వీనర్, మాజీ సర్పంచ్ హెచ్ న్ రాము, ఎంపీటీసీ ఆంజనేయులు, కో ఆప్షన్ మేంబర్ ముస్తఫా, మల్లికార్జున, రవీంద్ర, నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## – హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర,మేజర్ న్యూస్ :** వాల్మీకి జయం తి వేడుకలు పట్టణంలో వాల్మీకి కులస్తు లు ఘనంగా నిర్వహిం చారు. స్థానిక పట్టణం లో వాల్మీకి సర్కిల్ వద్ద ఉన్న వాల్మీకి వద్ద నిర్వహించిన వేడుకలకు మాజీ శాసనసభ్యులు మద్దనకుంట ఈరన్న హాజరైనారు. తొలుతగా కార్యక్రమానికి విచ్చేసిన ఈరన్నకు మడకశిర వాల్మీకి అధ్యక్షులు చింతపండు మోహన్ ఆయనకు శాలువాకప్పి, పూల మాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసినా ఆయన అనంతరం వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షు లు చింతపండు మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్,, తెలుగు దేశం పార్టీ నాయకులు, , కార్యకర్తలు, భక్తాదులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ అండర్ 14 బాల బాలికల పోటీలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో నిర్వహిస్తున్న 68వ రాష్ట్ర రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14 బాల, బాలికల ఫుట్బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో భాగంగా, చివరి రోజైనా ఆదివారం నాడు, మ్యాచులు హెూరాహెూరీగా జరిగాయి. బాలికల విభాగంలో అనంతపురం, ఈస్ట్ గోదావరి మధ్య జరిగిన ఫైనల్ పోటీల్లో అనంతపురం బాలికల జట్టు 4- 0 తేడాతో ఈస్ట్ గోదావరి పై విజయం సాధించి బాలికల విభాగంలో విజేతగా నిలిచింది. తూర్పు గోదావరి రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో చిత్తూరు జట్టు, నాలుగవ స్థానంలో పశ్చిమ గోదావరి జట్లు వరుసగా నిలిచాయి. బాలురు విభాగంలో.. అనంతపురం, శ్రీకాకుళం మధ్య జరిగిన బాలుర ఫైనల్స్ పోటీలో అనంతపురం జట్టు విజయ దుందిబి మోగించి విజేతగా నిలిచింది. విశాఖపట్నం బాలుర జట్టు మూడో స్థానంలో, చిత్తూరు చెట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. టోర్నమెంట్ అబ్జర్వర్ అనిల్ నాయక్ జాతీయ స్థాయికి వెళ్లే ఆంధ్ర ప్రదేశ్ బాల, బాలికల జట్లను ప్రకటించారు. వీరు మహారాష్ట్రలోని నాందేడ్ లో జరిగే టోర్నమెంట్ లో





పాల్గొంటారు. టోర్నమెంట్ దిగ్విజయానికి కారణమైన ఎమ్మెల్యే బాలకృష్ణ కు అందరూ కృతజ్ఞతలు, తెలియజేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన టీం మేనేజర్స్ ఇక్కడ ఏర్పాటు గురించి సంతృప్తి వ్యక్తం చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ కు ధన్యవాదాలు తెలియజేశారు. టోర్నమెంట్లో సమస్యలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కార్మికులు కూడా ఎక్కడ చెత్త కనబడకుండా చాలా పరిశుభ్రంగా క్రీడా మైదానాన్ని ఉంచడంలో కీలకపాత్ర పోషించారు. గత మూడు రోజుల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు కూడా విధులు నిర్వర్తించి టోర్నమెంట్ విజయానికి తమ వంతు కృషి చేశారు.మెడికల్ సిబ్బంది కూడా మూడు రోజులు విశేషమైన సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరవ వార్డు కౌన్సిలర్ డి ఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు చంద్రకళ, కౌన్సిలర్లు సతీష్ కుమార్, అయూబ్, టిడిపి నాయకులు దుర్గా నవీన్, షఫీ, ఎంఈఓ గంగప్ప, ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యమ్మ, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ మొరార్జీ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకనాథ్, టోర్నమెంట్ అబ్జర్వర్ అనిల్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివకుమార్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు సురేష్ కుమార్, కోశాధికారి రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మట్కా, పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మట్కా, పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి మట్కాకు సంబంధించి కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 50,200/- నగదు సీజ్ చేశారు. పుట్లూరు, తాడిపత్రి రూరల్ యు.పి. ఎస్ , గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసులు వేర్వేరుగా దాడులు చేపట్టి పేకాటకు సంబంధించి 03 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్టు చేసి రూ. 54,360/- నగదు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు



వాహనాల చట్ట ప్రకారంగా 476 కేసులు నమోదు చేశారు. రూ. 1,27,800/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 36 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 10 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 106 మందిని తనిఖీలు చేసి 08 మందిని పోలీసు స్టేషన్లకు తరలించారు.

జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి 493 వాహనాలను చెక్ చేశారు. గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అదేవిధంగా... జిల్లా వ్యాప్తంగా 177 ఏటిఎం కేంద్రాలను చెక్ చేసి భద్రతపై సమీక్షించారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల కట్టడి కోసం జిల్లాలో 30 పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

## రెడ్డి బాంబు పేలింది!!

# క్రాకర్స్ దందాను శాసిస్తున్న ఘనుడు..

**- హెూల్ సేల్ అనుమతితో పరిమితికి మించి నిలువ.. - ఒక్క షాపు లైసెన్స్‌తో ఐదు కౌంటర్ల నిర్వహణ...**

**- వారం వ్యవధిలోనే కోట్లాది రూపాయల జీరో బిజినెస్... - జీఎస్టీ, సేల్స్, ఇన్‌కం టాక్స్ తుస్‌పటాక్...**



**అనంతపురం మేజర్ న్యూస్ :** దీపావళి.. కాంతులు వెదజల్లె ఈ పండుగ.. కుల మతాలకు అతీతంగా అందరిలో ఆనందాన్ని నింపుతుంది. ముఖ్యంగా చిన్నపిల్లల పండుగగా దీన్ని దిగువ మధ్య ఎగువ తరగతి వాళ్ళు జరుపుకుంటే.. స్టేటస్ సింబల్గా కొందరు భావిస్తుంటారు. రోజుల వ్యవధిలోనే కోట్లాది రూపాయల వ్యాపారం దీపావళి చేసిపెడుతుంది. దీన్ని పసిగట్టిన కొందరు వ్యాపారులు క్రాకర్స్ బిజినెస్ లోకి అడుగు పెట్టారు. అయితే ఇది అందరికీ అచ్చి రాలేదు సుమ. ఈ వ్యాపారం లోకి వచ్చిన అనేకమంది తుస్ పటాకుగా మారి జేబులు కాల్చుకుంటే.. ఆ రెడ్డి బాంబు మాత్రం రీ సౌండ్ లో పేలుతోంది. దశాబ్దానికి పైగా ఈ వ్యాపారాన్ని శాసిస్తున్న ఆ రెడ్డి వాస్తవానికి హెూల్ సేల్ కు సంబంధించి ఒక లైసెన్స్ తీసుకున్నాడు. అయితే పరిమితికి మించి స్టాక్ నిల్వ ఉంచడమే కాకుండా రిటైలర్ వ్యాపారం లోకి ప్రవేశించి ఒక షాపుకు మాత్రమే అనుమతి పొందాడు. ఇస్కాన్ వద్ద ఒక షాపు లైసెన్స్ తో ఐదు కౌంటర్లు నిర్వహిస్తూ.. కోట్లాది రూపాయలు గడిస్తున్నాడు. మరి ఇంతా తెలిసినా.. కఠిన చర్యలు తీసుకోవాల్సిన జీఎస్టీ, సేల్స్, ఇన్కమ్ టాక్స్ రెడ్డి వారి జీరో బిజినెస్ లో తుస్ పటాక్ గా మారిన అంశాలను మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

### క్రాకర్స్ షాపుల నిర్వాహకులకు చుక్కలు.. వారి జులుం ఎందుకో..?

కుటుంబ సమేతంగా ఎంతో సంతోషంగా జరుపుకునే దీపావళి పర్వదినంలో బాణాసంచా అగ్రగామిగా నిలుస్తుంది. మరి అలాంటి క్రాకర్స్ కొనాలంటే మాత్రం అనంత నగరంలో అంత ఆషామాషీ కాదు. గత నాలుగైదు సంవత్సరాలుగా నగరవాసులకు దగ్గరగా ఉండే రాంనగర్ 80 ఫీట్ రోడ్డు శ్రీనగర్ కాలనీ బయలు ప్రాంతంలో షాపులు ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి అధికార పార్టీ నాయకులు అంటూ కొందరు అనధికార జులుం ప్రదర్శిస్తున్నారు. జి హుజూర్ అంటూ అధికారుల సైతం లేనిపోని నిబంధనలు తీసుకొస్తున్న వైనం నేటి కథనంలో..

**జనం కోసమే**

**సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
**ఎన్. లక్ష్మీనారాయణ**
ఫోన్ నెంబర్ : 63011 07116

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# వాలీబాల్ టోర్నీ విజేతగా ఎస్ఎస్‌బిఎన్

**- ఐదేళ్ల తర్వాత విజయకేతనం ఎగరేసిన జట్టు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఎస్కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల వాలీబాల్ టోర్నీ విజేతగా ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల జట్టు నిలిచింది. ఆర్ట్స్ కళాశాల జట్టుపై ఎస్ ఎస్ బీ ఎన్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఎస్కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల వాలీబాల్ టోర్నీలో ఐదేళ్ల తర్వాత విజయకేతనాన్ని ఎగరవేసింది. కళాశాల క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జట్టుకు విజయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎస్కే యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ జెస్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్ యూనివర్సిటీల సౌత్ జోన్ పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవు

- దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి..
- ఏ చిన్న ప్రమాదం జరిగినా వెంటనే డయల్ -100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారమివ్వండి
- పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు బాణసంచా కాల్చాలి - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే టపాసులు విక్రయించాలని... మిగితా ఎవరు అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళి పురస్కరించుకుని జిల్లాలో టపాసుల అక్రమ విక్రయాలు జరుగకుండా ఉండేందుకు... లైసెన్స్ కల్గిన దుకాణదారులు పాటించాల్సిన నియమ నిబంధనలు... ప్రజలు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన మాటల్లోనే... శాశ్వత, తాత్కాలిక లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసం చా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలి. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వల్లాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్లు కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. బాణసంచాను దీపాలు, లాంతర్లు దగ్గర ఉంచరాదు. వంట గది కిటికీలు మూసేయాలి. అగ్గిపెట్టె, లైటర్ల దగ్గర టపాసులు ఉంచరాదు. పొడగాటి అగరబత్తులు, కొవ్వొత్తుల ద్వారానే కాల్చాలి. రెండు బకెట్ల నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదు. జిల్లాలో ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా... అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100/112 లేదా సబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.



## శ్రీ జల దుర్గాదేవి దేవాలయ నూతన కమిటీ నియామకం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని కంసల్ పేట శ్రీ జలదుర్గాదేవి దేవాలయం నూతన కమిటీ ఆదివారం నాడు, సాదిశెట్టి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ ప్రెసిడెంట్ టి మునిరాజు, వైస్ ప్రెసిడెంట్ బిఎ సోమశేఖర్, సెక్రటరీ సునీల్, జాయింట్ సెక్రెటరీ భాగ్యమ్మ, ట్రెజరర్ బి రమేష్ బాబు నియమితులయ్యారు. సాదిశెట్టి సంఘం ప్రెసిడెంట్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీ వారికి సూచించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ వారిని సాదిశెట్టి సంఘం ప్రెసిడెంట్ వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ జెసి శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ (బాచి), సెక్రటరీ రాజు, ట్రెజరర్ లక్ష్మీప్రసాద్ ఘనంగా పూలమాల దుశ్వాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే వి ఎస్ వేణు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : జాతీయ రహదారి నిర్మాణం కారణంగా రైతులు ఎంత భూ మిని కోల్పోయారో గుర్తించి వారికి ప్రభు త్వ ఆదేశాల మేరకు న్యాయబద్ధంగా పరిహారం అందిస్తామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ముదిగుబ్బ శివారులో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తాము కోల్పోయిన భూమి కన్నా తక్కువ భూమికి సొమ్ము ప్రకటించారని తద్వారా తాము నష్ట పోతున్నట్లు సంబం ధిత రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది. తద్వారా పనులు ఆటంకం కలిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఆదివారం ఆర్డిఓ మహేష్ సంబం ధిత భూములను పరిశీలించి రైతుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం సంబంధిత రైతులు ఎంత భూమి కోల్పోయారు , వారికి ప్రకటించిన పరిహారం వివరాలను డిటి నారాయణస్వామి ద్వారా పరిశీలించారు, అనంతరం రహదారి నిర్మాణం కారణంగా భూమి కోల్పోయిన రైతులకు భూమి విస్తీర్ణం మేరకు పరిహారం అందించడానికి చర్యలు తీసుకుం టామని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## అన్నదాన సత్రానికి విరాళం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ దుర్గా పాపనేశ్వర వీరభద్ర స్వామి అన్నదాన సత్రానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన చిక్కబళ్లాపుర వాసులు 35 ప్యాకెట్ల బియ్యమును విరాళంగా ఇచ్చారు. సుమారుగా వీటి విలువ 40వేలు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా బియ్యం పంపిణీ చేసిన దాతలను అన్నదాన సత్రం కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేల్ నారాయణప్ప, కెఆర్ అనిల్ కుమార్, జీవి గంగాధర్, శ్రీనివాస్ మూర్తి, వెంకటేష్, అన్నదాన కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు తరలిరండి - ఏపీ వాల్మీకి సంఘం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వాల్మీకి సంఘం సభ్యులు, నాయకులు, ప్రజలు నవంబర్ 2 వ తేదీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు తరలి రావలసిందిగా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం కోరింది. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోయ వాండ్లపల్లి వాల్మీకి గుహలు సమీపము నందు జగద్గురు వాల్మీకి ప్రసన్నానంద పురి మహాస్వామిజి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వాల్మీకి విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా నాయకులకు, ప్రజాప్రతినిధులకు వాల్మీకి సంఘం సభ్యులకు కరపత్రములు అందజేశారు.



## ఉచిత ఇసుకపై హర్షం..



నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం పేద లకు అండగా ఉంటూ అందిరికి అందుబాటులో ఎడ్ల బండ్ల తో పాటు ట్రాక్టర్లతో కూడా ఉచితంగా ఇసుక తోలుకొని అవకాశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పిం చడంపై మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఎద్దుల అంజినప్ప హర్షం వ్యక్తం చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇసుక కోసం జగన్మోహన్ రెడ్డి పేదలను దోపిడీ చేశారని, పేదల కడు పు కొట్టి చేతకాని సీఎంల ముద్ర వేసు కున్నారన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పేదల పండుగ ఉచిత ఇసు క విధానాన్ని ప్రవేశ పెట్టి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసు కున్నారని పేదలకు అందుబాటుగా తీసుకున్న ఉచిత ఇసుక నిర్ణయం పట్ల ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా గృహ నిర్మాణదారు లకు ఉరుట లభించిం దని, నూతన ఇసుక తరలింపు నిర్ణయం పై పేదలకు మంచి జరు గుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నూతన నిర్ణయంతో ఇసుక ఇబ్బందులు తొలగిపోతాయని ఎద్దుల అంజనప్ప హర్షం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వంలో మంచి జరుగుతుందో ప్రజలు గుర్తుపెట్టుకోవాలని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం సున్నంపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ మారెమ్మ దేవి సేవా టెంపుల్ టెస్ట్ ఆధ్వ ర్యంలో దేవరాజ్ స్వామి సహకారంతో అనంతపురం సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో హెల్త్ క్యాంప్ నిర్వహిం చారు. ఈ క్యాంపులో ఎక్కువ మంది పాల్గొని బీపీ, షుగర్, గుండె పరీక్షలు నిర్వ హించారు. కిమ్స్ సవేరా హాస్పిటల్ నుండి డాక్టర్ రా మ్మూర్తి వారి మిత్రబృందం పాల్గొన్నారు. గ్రామ వికాస్ విభాగ్ సమజక్ చంద్రశేఖర్ జిల్లా సంయోజక్ దేవర స్వామీజీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు ఆదివారం యాడికి 1990-91 పదవ తరగతి పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, అస్మత్ రెడ్డి, నారాయణస్వామి, కుల్లాయి రెడ్డి, మహబూబ్ బాషా, జనార్ధన, ఈశ్వరప్ప దాదాపుగా 200మంది విద్యార్థులు ఆత్మీయ అపురూప సమ్మేళనంలో పాల్గొన్నారు. ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలోని అనేక తీపి జ్ఞాపకాలు పూర్వపు విద్యార్థులు నెమరు వేస్తున్నారు. అనంతరం ఆనాటి విద్యార్థులు నేడు నిర్వహిస్తున్న వృత్తి, కుటుంబ నేపథ్యం గురించి వివరించి తాము ఈ స్థాయికి కారణమైన గురువులను ప్రత్యేకంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. తదనంతరం వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, ప్రత్యేక భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, భీమేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బలరామయ్య, రామయ్య, ప్రెస్ శ్రీనివాసులు నూర్‌బాష తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలపై విద్యుత్ భారాన్ని ఉపసంహరించండి : సిపిఎం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రజలపై విద్యుత్ బారాలను ఉపసం హరించుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీమండల శాఖ మహా సభ నల్లమాడలో సాయి కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ...టిడిపి కూటమి ప్రభు త్వం ఎన్నికల వాగ్దాని కి విరుద్ధంగా చార్జీ లను నలభై నాలుగు శాతం శాతం పెంచ డాన్ని సిపిఎం నల్ల మాడ మండల శాఖ ఖండించిం ది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ, దేశ ప్రజలకు ద్రోహం చేస్తోందని అన్నారు.రాజ్యాంగంపై దాడి చేస్తున్న బిజెపి మతోన్మాద శక్తులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు వేయించుకు న్నారని, అధికారం లోకి వచ్చిన తరువాత భారీగా విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లో ఉండగా అంతకుముందున్న టిడిపి ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల సర్దుబాటు విద్యుత్ ఛార్జీలను పెంచాల్సి వచ్చిందని ఇప్పుడు టిడిపి ప్రభుత్వం తాను పెంచిన ఛార్జీ లకు వైసిపి ప్రభు త్వమే కారణమని చెబుతోందని తెలిపారు. ఈ రెండు ప్రభుత్వాలు ప్రైవేటు ఉత్పత్తిదారుల నుండి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నాయని వివరిం చారు. ప్రైవేటు పెట్టుబడులకు దాసోహం అవు తున్నారని, పీక్ లోడ్ పేరుతో యూనిట్ కు సుమారు రూ. ఎనిమిది రూపాయలు పెట్టి కొనడం జరుగుతోందన్నారు. ప్రపంచ బ్యాంకు సిఫార్సులకు అను గుణంగా విద్యుత్ ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహి స్తోందని పేర్కొన్నారు. 2022-2023 సం వత్సరంలో అధిక ధరలకు ప్రైవేటు విద్యుత్ కంపెనీల సర్దుబాటు సర్ ఛార్జీల పేరుతో 2024 నవంబరు నుండి 2026 జనవరి వరకు యూనిట్ కు రూ.0.83 పైసలు చొప్పున పద హై దు నెలల పాటు వినియోగ దారులు అదనంగా చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు కార్మికులు ఈ అదనపు భారాన్ని మోయలేరని, ప్రత్యే కించి అసంఘటిత కార్మికులు, నిరుద్యో గులపై ఈ భారం అత్యధికంగా ఉంటుం దని పేర్కొన్నా రు. గత వైసిపి ప్రభుత్వం ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ఎన్నికల్లో ఓడిపోయిందని, టిడిపి కూటమి ప్రభుత్వం దీని నుండి గుణపాఠం తీసుకుని వెంటనే పెంచిన ఛార్జీలను ఉపసం హరించాలని కోరారు. సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ప్రజలందరూ కలిసి పోరాడకపోతే 2024 - 25 ఆర్థిక సంవత్సరం సర్దుబాటు ఛార్జీలను 2026-27లో అదనంగా మోయాల్సి వస్తుం దని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ శాఖ సభ్యులు ఆదినారా యణ, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాలలో ఆల్‌మేవా రాష్ట్రస్థాయి సమావేశం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆదివారం నంద్యాల లోని నేషనల్ పీజీ కళాశాలలో రాష్ట్ర ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా రాష్ట్ర వార్షిక మహాసభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫారూఖ్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆల్ మేవా వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఇంజనీర్ , సభాధ్యక్షులుగా అబూలైస్ రాష్ట్రంలోనే అన్ని జిల్లాల సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఉమ్మడి జిల్లా మేవా సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి మైనార్టీ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాల లోని ముస్లిం మైనార్టీ సమాజం తరఫున తమరికే నమస్కరించి తెలుపుకున్న విన్నపం ఏమనగా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముస్లిం మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి వారి సంక్షేమానికి కృషి చేస్తుందని విశ్వసిస్తున్నాము. ముఖ్యంగా ముస్లిం మైనార్టీలలో నిరుపేద కుటుంబాలలో అనేక ఇబ్బందులు ఉన్నాయని తెలియజేసుకుంటూ ముస్లిం మైనార్టీ ఉద్యోగుల సంఘం బలోపేతానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాము. ముస్లింల అభ్యున్నతి కొరకు పలు డిమాండ్లను తమ దృష్టికి విన్నవించుకొంటున్నాము. వాటిని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సిఫారసు చేసేందుకు కృషి చేయాలని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్రాస్ నవీన విధానం అమలు చేయడం పట్ల యావత్తు ముస్లిం సమాజం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఆల్ మైనార్టీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా తరఫున సమర్పిస్తున్న డిమాండ్లను సహృదయంతో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని విశ్వసిస్తున్నామన్నారు. ఆల్ మైనారిటీఎంప్లాయిస్ వెల్ఫేర్అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్, అనంతపురం ఉమ్మడి జిల్లా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేపీ నగేష్ ఎన్నిక



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేపీ నగేష్ ఎన్నికయ్యారు. ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు సూచనల మేరకు జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ఆదివారం నగరంలోని ఎంఈఫ్ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కెపీ నగేష్‌కు నియామక పత్రం అందచేశారు. కెపీ నగేష్ స్వస్థలం శింగనమల మండలం శివపురం గ్రామం కాగా, ఆయన శెట్టూరు మండలం లక్ష్మంపల్లి హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో విద్యార్థి దశ నుండి క్రియాశీలకంగా పని చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. ఛలో ఢిల్లీ, ఛలో హైదరాబాద్ కార్యక్రమాలకు మాదిగ ఉద్యోగులను,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను తరలించడంలో ఎంతో కృషి చేశారు. తన సేవలను గుర్తించి అధినాయకత్వం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించినందుకు ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్,హెచ్‌బి రవిశంకర్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్‌లకు కెపీ నగేష్ ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించడానికి కష్టపడి పని చేస్తానని, మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన వైయస్సార్సీపి నాయకులు...



మడకశిర, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి రూరల్ కన్వీనర్ రామిరెడ్డి మనవడు అరుణ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలోఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, జడ్పిటిసి సరోజమ్మ మూర్తి, ఎంపీపీ కవితా సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నాయకులు వధువు వరుడును ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జయ పద్మ హనుమంతు, గౌడనహల్లి సర్పంచ్ హనుమంత రాయప్ప, చంద చర్ల సర్పంచ్ దేవుల నాయక్, నరసింహప్ప, నాగరాజు, రమేష్, నారాయణ, చిరంజీవి , తిమ్మారెడ్డి, రవికుమార్, విజయ్, మంజు, శశి , వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారికి ఏపీటీఎఫ్ శుభాకాంక్షలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా శాఖ పక్షాన అనంతపురం జిల్లాకు నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖను అభివృద్ధి పరంగా రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడా నికి ఏపీ టీఎఫ్ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కుల శేఖర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు వర ప్రసాద్, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, రామానాయక్, సీనియర్ నాయకులు గంధం శ్రీనివాసులు, ఐపీయ కమిటీ సభ్యులు సత్యప్రసాద్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అశోక్ నాయక్, జిల్లా నాయకులు నాగార్జున రెడ్డి, హుస్సేన్ ఖాన్, నారాయణ పాల్గొన్నారు.

## టిటిసి పరీక్షలను పరిశీలించిన డీఈవో ప్రసాద్ బాబు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** టిటిసి (లోయర్ గ్రేడ్-థియరీ) పరీక్షలు ఆదివారం నగరంలోని రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 5 గంటల వరకు మూడు సెషన్లలో పరీక్షలు జరిగాయి. మెడికల్ సిబ్బంది మందులను అందుబాటులో ఉంచారు. పోలీసు బందోబస్తు కూడా నిర్వహించారు. ఈ పరీక్షలను నూతన డీఈవో ఎం.ప్రసాద్ బాబు, ఏసి గోవిందనాయక్ పరిశీలించారు. ఈ పరీక్షలకు 93 మందికి గాను 87 మంది హాజరైయ్యారని డీఈవో ప్రసాద్ బాబు, ఏసి గోవింద్ నాయక్ తెలిపారు.



# మానవత్వం చాటిన ఎమ్మెల్యే కందికుంట

**- గాయపడ్డ బాధితులను దగ్గరుండి ఆస్పత్రికి తరలింపు**

**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేద ప్రజలంటే అమితమైన అభిమానం. మానవత్వం మరోసారి ఎమ్మెల్యే కందికుంట చాటి చెప్పారు. ఆదివారం కదిరి రూరల్ మండలంలోని రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో దుస్తులు విక్రయించే వ్యాపారి గాయపడడం జరిగింది. గోరంట్ల నుండి కదిరికి వస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రోడ్డు ప్రమాదాన్ని గమనించి, గాయపడ్డ వ్యాపారిని ఆటోలో చికిత్సలు నిమిత్తం కదిరి ఏరియా ఆస్పత్రికి తరలింప చేశారు. ఆపై గాయపడిన వ్యాపారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడ నుండే వైద్యులకు ఫోన్ ద్వారా సూచించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గాయపడిన వ్యక్తిని దగ్గరుండి ఆస్పత్రికి తరలింపు చేసిన తీరును అక్కడున్న వారు ఎమ్మెల్యే పట్ల ప్రశంసలు కురిపించారు.



## అక్రమంగా టపాసులు నిల్వ ఉంచితే

# కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ..



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయాలు చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు విక్రయించడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. టపాసుల విక్రయాల విషయంలో చట్టపరమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, అనుమతులు కల్గిన వారు మాత్రమే కేటాయించిన ప్రదేశాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయాలు జరపాలి అని తెలిపారు. టపాసుల దుకాణాల వద్ద నీరు, ఇసుక, అగ్నిమాపక సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచినా, తయారు చేసినా, విక్రయాలు చేసినా, అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పర్యవేక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా ప్రమాదం జరిగినా లేదా అక్రమ టపాసుల విక్రయం జరిగితే వెంటనే డయల్-100 లేదా డయల్-112 కి సమాచారం అందించాలని సూచించారు. సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ వి రత్న చెప్పారు.